క్లుప్తంగా

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు కావలి గ్రీష్మ



కార్యక్రమంలో మాట్లాడుతున్న గ్రీష్మ

విజయనగరం ఫోర్ట్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు కావలి గ్రీష్మ పిలుపునిచ్చారు. స్థానిక వీటీ అగ్రహారం బీసీ కాలనీలో ఉన్న మహిళా ప్రాంగణాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు తదుపరి ఉన్నత శిక్షణ కొరకు ప్రతిపాదనలు చేస్తానని చెప్పారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని కొనియాడారు. అనంతరం బ్యుటీషియన్, మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణ పొందిన 90 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సహకార సంస్థ మేనేజర్ పి. విమల, తదితరులు పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సుకు స్పందన కరువు



రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజా స్పందన కరువవుతోంది. నగరంలోని తోటపాలెం వద్ద సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య, తహసీల్దార్ కూర్మనాథ్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సదస్సు వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు. సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తహసీల్దార్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వలలో పడిన కొండచిలువ



కొండచిలువ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి చంపావతి నదిలో భారీ కొండచిలువ మత్స్యకారుల వలకు చిక్కింది. చేపలవేటలో భాగంగా గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు ఆదివారం సాయంత్రం నదిలో వల వేశారు. తిరిగి సోమవారం ఉదయం వల తీయగా బరువుగా రావడంతో భారీగా చేపలు పడ్డాయని మత్స్యకారులు సంతోషపడ్డారు. తీరా వల బయటకు తీసేసరికి అందులో పది అడుగుల భారీ కొండచిలువ కనిపించింది. అయితే ఆ కొండచిలువ అప్పటికే మృతి చెంది ఉందని మత్స్యకారులు చెప్పారు. పక్కనే ఉన్న కొండపై నుంచి నదిలోకి దిగిన కొండచిలువ వలలో చిక్కుకున్నట్లు తెలిపారు.

గంజాయి రవాణాపై గట్టి నిఘా

- డీఎస్పీ రాఘవులు



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ రాఘవులు

గుర్ల: గంజాయి రవాణాపై నిఘా పెంచాలని స్థానిక ఎస్‌ఐ నారాయణరావు,పోలీస్ సిబ్బందిని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. రికార్డులు, ఎఫ్ఐఆర్ కాపీలు, కేసుల వివరాలను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలతో పాటు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. డీఎస్పీ వెంట సీఐ శంకరరావు ఉన్నారు.

చిరు వ్యాపారులకు అండగా..

- వ్యాపారులను గుర్తించేందుకు కొనసాగుతున్న సర్వే
- కేంద్ర ప్రభుత్వ పథకాల వర్తింపే లక్ష్యం



చిరు వ్యాపారులు

విజయనగరం: చిరు, వీధి వ్యాపారులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం సర్వే చేపడుతోంది. ఇప్పటికే పీఎం స్వనిధి కింద రుణాలు పొందిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే మరిన్ని పథకాలు వర్తించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక సర్వే చేపడుతున్నారు. వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు చాలామంది వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి అప్పు చేసి వ్యాపారాలు చేస్తుంటారు. వచ్చిన రాబడి కన్నా వడ్డీ ఎక్కువవుతుండడంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో వ్యాపారాల్లేక పోవడంతో చాలామంది ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం వారిని ఆదుకునేందుకు పీఎం స్వనిధి పథకం అమల్లోకి తీసకువచ్చి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించింది. వారిని మరింతగా ఆదుకునేందుకు ప్రస్తుతం చిరు, వీధి వ్యాపారుల సర్వే చేపడుతున్నారు. ఇప్పటికీ రుణాలు తీసుకోకపోతే ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతానికి విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు 30 శాతం సర్వే పూర్తయింది. సర్వే అనంతరం పీఎం స్వనిధి కింద రుణం తీసుకుంటున్న లబ్ధిదారులకు కేంద్రప్రభుత్వం అమలు చేసే 8 పథకాల కింద కూడా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోనున్నారు. పీఎం స్వనిధి కింద తొలుత చిరు, వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేలు బ్యాంక్ నుంచి రుణం ఇప్పించింది. దానిని సక్రమంగా చెల్లించిన వారికి వెంటనే రూ.20 వేలు ఇచ్చారు. అది కూడా కడితే రూ.50 వేలు వరకు రుణం ఇచ్చారు.

పక్కాగా సర్వే..

విజయనగరం కార్పొరేషన్‌లో సర్వే శరవేగంగా చేపడుతున్నాం. మెప్మా యంత్రాంగం పూర్తిగా అదే పనిపై ఉన్నారు. నెల రోజుల్లో పూర్తి చేస్తాం. వీధి, చిరు వ్యాపారులకు ఇది మంచి కార్యక్రమం. రాబోయే రోజుల్లో వారికి మరింత మేలు జరుగుతుంది. – సన్యాసిరావు, సీఎంఎం, విజయనగరం కార్పొరేషన్

తాజా సర్వే ఇలా...

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రస్తుతం 'స్వానిధిబీ స్వాభిమానంబీ పక్వాడా' కార్యక్రమం పేరుతో సర్వే చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేసే సురక్ష బీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం శ్రమయోగి మాన్‌ధన్ యోజన, జనధన్‌యోజన, వన్ నేషన్ వన్ రేషన్ కార్డు, జీవన్ సురక్ష యోజన, రిజిస్ట్రేషన్ అండర్ బీఓసీడబ్ల్యు (బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్), మాతృవందన యోజన పథకాల కింద లబ్ధి పొందుతున్నారా? లేదా? అనేది సర్వేలో గుర్తిస్తున్నారు. ఒక వేళ తీసుకోకపోతే వాటిని కూడా అందజేసి వారికి మరింత ఆర్థిక లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారు.

విరాళాలు సేకరించడం యువత బాధ్యత



ఎన్‌సీసీ క్యాడెట్లతో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు

విజయనగరం అర్బన్: దేశ రక్షణకు పాటుపడుతున్న సైనిక దళాలకు విరాళాలు సేకరించడం యువత బాధ్యతని సత్య కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు అన్నారు. కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఆర్మీ పతాక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్మంలో సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, సత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సాయిదేవమణి, వివిధ విభాగాల అధిపతులు, ఎన్‌సీసీ ఆఫీసర్స్ కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, కె.సత్యనారాయణ, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

స్పందన అంతంతమాత్రమే..



అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న అధికారులు

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భిన్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారం పేరిట వచ్చే అర్జీదారులు కన్నా.. అధికారులే ఎక్కువ మంది ఉండడం గమనార్హం. సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుంచి రెండు వినతులు రావడం ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది. గడిచిన కొద్ది వారాలుగా ఇదే పరిస్థితి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వినతులు స్వీకరించిన కమిషనర్ వాటిని పరిష్కరించాలంటూ ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, ఈఈ టి.రాయల్‌బాబు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

పూసపాటిరేగ: మండలంలోని వెంపడాం గ్రామంలో అనధికారంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులో పది మద్యం సీసాలతో ఓ వ్యక్తిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు భోగాపురం ఎక్సైజ్ సీఐ వి. రవికుమార్ తెలిపారు. నిందితుడు పి. రమణపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు. ఎవరు అనధికారంగా మద్యం విక్రయించినా చర్యలు తప్పవన్నారు. ఎస్సైలు సురేష్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కొనుగోలుపై విచారణ జరిపించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ



ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలియజేస్తున్న సీపీఐ నాయకులు

విజయనగరం పూల్‌బాగ్: అదానీ విద్యుత్ కొనుగోలుపై ఆధారాలున్నా విచారణ వెంటనే చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో అమర్ భవన్ నుంచి విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు సోమవారం నిరసన ర్యాలీచేపట్టి, మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఉందని తెలిసినా, ఎందుకు దర్యాప్తు జరపడం లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టంను (పీఎఫ్ఏఎస్పీఏ) ఉపసంహరించాలని, అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి. రామకృష్ణ, ఎ, జగన్నాథం, ఎ. రాములు, తదితరులు పాల్గొన్నారు.

బకాయి జీతాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, సీఐటీయూ నాయకులు

విజయనగరం అర్బన్: గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న గ్రీన్ అంబాసిడర్లకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని పంచాయితీ అండ్ గ్రీన్ అంబాసిడర్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ.. బకాయిలో ఉన్న జీతాలు చెల్లించడంతో పాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. విధి నిర్వహణకు అవసరమైన పరికరాలు, పనిముట్లు ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జగన్‌మోహన్, జిల్లా కమిటీ సభ్యులు బలన శ్రీను, పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ల సంఘ నాయకులు అప్పారావు, సూకరాజు, కృష్ణ, కామేష్, నరసింహమూర్తి, అప్పలనాయుడు, సన్యాసిరావు, సూరిబాబు, భవానీ, వరలక్ష్మి, సోములు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి



గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ దాట్ల కీర్తి సూచించారు. మండలంలోని కొండవెలగాడలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కూర్మినాయుడు, సర్పంచ్ గదల బంగారమ్మ, తహసీల్దార్ సుదర్శనరావు, హెచ్‌డీటీ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు. – నెల్లిమర్ల రూరల్

అభినందనలు..



విజయనగరం కరాటే అసోసియేషన్ ఇటీవల నిర్వహించిన ఇండివిడ్యువల్ చాంపియన్‌షిప్‌లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి గేదెల తన్మయశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండు బహుమతులు సాధించింది. ఈ మేరకు విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ విక్రమ్, పీఈటీలు, డీన్లు సూర్యచంద్ర, సత్యనారాయణ, చిన్నంనాయుడు, కోచ్ తాతారావు, తదితరులు సోమవారం అభినందించారు. – విజయనగరం అర్బన్

చక్రాల బళ్లు పంపిణీ..



నగర వీధులను మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారి కొండపల్లి సాంబమూర్తి సోమవారం చక్రాల బళ్లు (వీల్ బారోస్) అందజేశారు. స్థానిక పాలాస్పత్రి వద్ద 60 బళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయానికి ఒకటి చొప్పున అందించామని.. సిబ్బంది అంకితభావంతో పారిశుద్ధ్య ప్రక్షాళన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, రవిశేఖర్, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం

నెల్లిమర్లలో ర్యాలీ



నెల్లిమర్ల మండల కేంద్రంలో వెలుగు ఏపీఎం సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండర్ ఆధారిత ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో చిన్న పిల్లలు, స్త్రీల మీద జరుగుతున్న దాడులకు, హింసకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కలిగించడానికి జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తున్నారని.. అందులో భాగంగా గత నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు పలు దఫాలుగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు. – నెల్లిమర్ల

త్వరితగతిన ఆడిట్ పూర్తి..



విజయనగరం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ పల్లి నల్లనయ్యను ఆడిట్ అధికారులు సోమవారం కలిసి 2023 – 24 ఆడిట్ నిర్వహణకు సహరించాలని కోరారు. అవసరమైన రికార్డులు అప్పగించడంతో పాటు సిబ్బంది తమకు సహకరించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. అందరి సమన్వయంతో ఆడిట్‌ను త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. సమావేశంలో ఆడిట్ అధికారులు ప్రభావతి, సతీష్, కిశోర్ , కార్పొరేషన్ అకౌంట్స్ విభాగ అధికారులు రోజా, వెంకటలక్ష్మి, నర్సింగ రాజు, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం

ప్రచారం..



ప్రచారం చేపడుతున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

డెంకాడ: మండలంలోని అమకాం, గంట్లాం, గొల్లపేట, గుంకలాం, గొలగాం గ్రామాల్లో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై భక్తులు సోమవారం ప్రచారం చేశారు.

ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం కమిటీ సభ్యులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదినం...



విజయనగరం ఫోర్ట్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నెల్లిమర్ల: కేక్ కట్ చేస్తున్న సతీష్, తదితరులు

విజయనగరం ఫోర్ట్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్, పార్టీ నాయకులు ఎస్. శ్రీనివాస్‌రావు, ఎం.డి హుస్సేన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్లలో..

నెల్లిమర్ల: నియోజకవర్గ కేంద్రమైన నెల్లిమర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త గంటా సత్యనారాయణ(సతీష్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాయల సురేష్, కనకల పద్మనాభం, దేబార్కి గురువులు, కొమ్మూరు మధుసూదనరావు, పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.